మంగళవారం
10మార్చి 2026
సంపుటి: 02 సంచిక:350
పేజీలు : 04, వెల రూ. 2రూ/
ఎడిటర్ : మజ్జి శివ కుమార్..

Published by:Vizianagaram, Visakhapatnam, Srikakulam, Parvathipuram manyam, Anakapalli, Kurnool, Alluri, Guntur, Vijayawada, East & West Godavari, Tirupathi, Hyderabad

www.prajaswamyamtelugudaily.com

స్థాపితం : 2008

RNI No. APTEL/2008/24928Postal Registration No.: VZM/22/2020-2022 Period of Renewal

# ప్రజాస్వామ్యం
తెలుగు దినపత్రిక
PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)

## భగ్గుమంటున్న కాలం

అగాధంలోకి రూపాయి విలువ
అంతకంతకూ పతనం..
దేశ ఆర్థిక వ్యవస్థపై భారం
ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ-10



# ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ

**మొజ్తబా ఎంపికపై పెదవి విరుస్తున్న ప్రెసిడెంట్ మసౌద్ వర్గీయులు**
**అంతర్జాతీయ మీడియాలో కథనాలు**



టెహ్రాన్, : మొజ్తబా ఖమేనీని ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌గా సోమవారం 88 మంది మతపెద్దల కూడిన 'అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్' కౌన్సిల్ ఎంపిక చేసింది. ఈ మేరకు ప్రకటన కూడా విడుదల చేసింది. ఇక నుంచి దేశ రాజకీయాలు, సైన్యం, న్యాయ వ్యవస్థపై తుది నిర్ణయాధికారం ఆయనకే ఉంటుంది. మొజ్తబా ఎంపిక ప్రకటన తర్వాత టెహ్రాన్ వీధుల్లోకి పెద్ద ఎత్తున ప్రజలు వచ్చారు. ఆయన ఎంపికపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. 56 ఏళ్ల మొజ్జబా ఖమేనీకి ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్, భద్రతా వ్యవస్థలపై బలమైన పట్టు ఉందితండ్రి ఖమేనీ పాలన సాగిన సమయంలోనే ఆయన ప్రభుత్వ వ్యవహారాల్లో కీలకంగా వ్యవహరించారు. దేశాధినేత

వివరాలు2లో..

# ఢిల్లీ లిక్కర్ కేసులో మళ్లీ నోటీసులు



- కవిత, కేజ్రీవాల్ సహా 23 మందికి ఢిల్లీ హైకోర్టు నోటీసులు
- రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసిన సీబీఐ
- మార్చి 16 నాటికి విచారణ వాయిదా వేసిన ఉన్నత న్యాయస్థానం

న్యూఢిల్లీ, మార్చి 9: దేశ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ మళ్లీ కీలక మలుపు తిరిగింది. కేజ్రీవాల్, కవిత, మనీశ్ సిసోడియా సహా మొత్తం 23 మందికి ఢిల్లీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఫిబ్రవరి 27న రౌస్ అవెన్యూ కోర్టు అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, కల్వకుంట్ల కవిత సహా మొత్తం 23 మందిని ఈ కేసు నుంచి విముక్తి చేస్తూ తీర్పును వెలువరించిన సంగతి తెలిసిందేఈ నేపథ్యంలో కోర్టు తీర్పును ఢిల్లీ హైకోర్టులో సీబీఐ సవాల్ చేసింది. ఈ క్రమంలో సీబీఐ పిటిషన్‌పై సోమవారం హైకోర్టు విచారణ జరిపింది. కోర్టు, ప్రతివాదులకు

వివరాలు2లో..

# విజయ్‌కు సీబీఐ నుంచి పిలుపు



**కరూర్ కేసులో నేడు మరోసారి హాజరు కావాలని టీవీకే అధినేతకు నోటీసులు**
**ఇప్పటికే పలుమార్లు హాజరైన విజయ్**

న్యూఢిల్లీ, : ప్రముఖ నటుడు, తమిళగ వెట్రి కళగం పార్టీ (టీవీకే) అధినేత విజయ్‌కు సీబీఐ నుంచి మరోసారి పిలుపు వచ్చింది. కరూర్ కేసులో విచారణకు మరోసారి హాజరు కావాలని విజయ్‌కు సీబీఐ నోటీసులు జారీ చేసింది. కరూర్ కేసులో మరిన్ని వివరాలు సేకరించేందుకు

వివరాలు2లో..

# మంత్రివర్గంలో భారీ మార్పులు ?

**ఉగాది నాడే ముహూర్తం!-లోకేష్ టీమ్‌కు ప్రాధాన్యత!**



అమరావతి : రాష్ట్ర మంత్రివర్గంలో భారీ మార్పులు -- చేర్పులకు రంగం సిద్ధమైనట్లు తెలిసింది. ఈ మేరకు ముహూర్తం కూడా ఖరారైనట్లు చెబుతున్నారు. విశ్వసనీయ వర్గాల నుండి అందుతున్న సమాచారం ప్రకారం ఉగాదిన మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశం ఉంది. ఈ విస్తరణలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుమారుడు, ప్రస్తుత రాష్ట్ర మంత్రి లోకేష్ టీమ్‌కు పెద్ద పీట దక్కనున్నదంటూ జరుగుతున్న ప్రచారం రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే జిల్లాల్లో లోకేష్ టీమ్‌గా కొందరు ముద్రపడిన సంగతి తెలిసిందే. వీరిలో సీనియర్ల వారసులు కూడా ఉన్నారు. దీంతో వారిలో ఎవరికి మంత్రివర్గంలో బెర్త్ దక్కుతుందన్నది ఆసక్తికరంగా మారింది. బీహార్ పరిణామాల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లోనూ ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే, ఉగాదిన మంత్రివర్గంలో భారీ మార్పులు జరుగుతాయని, దానిలో లోకేష్ టీమ్‌కు పెద్దపీట వేస్తారంటూ జరుగుతున్న ప్రచారం ప్రాధాన్యత సంతరించుకుంది. తెలుగుదేశం పార్టీలో చంద్రబాబునాయుడి తరువాత, ఆ స్థానానికి వారసుడిగా లోకేష్ పేరు ప్రచారంలో ఉన్న సంగతి తెలిసిందే. దీనికి తగ్గట్టుగానే కొంతకాలంగా ఆయన సొంత టీమ్ నిర్మాణంపై దృష్టి సారించారు. నిజానికి గత ఎన్నికలకు ముందు చంద్రబాబు అరెస్ట్ తరువాత రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన యువగళం పాదయాత్ర సమయంలోనే ఈ విషయమై ఆయన కసరత్తు ప్రారంభించారు. గత ఎన్నికల్లో టిక్కెట్ల కేటాయింపు కూడా ఆ విధంగానే జరిగింది. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఢిల్లీకి వెళ్లిన అనేక సందర్భాల్లో నరేంద్రమోడీ, అమిత్‌షాలను లోకేష్ కలిసి వస్తున్న సంగతి తెలిసిందే. అనేక ఇతర రాష్ట్రాల్లో అనుసరించిన వ్యూహంలో భాగంగానే వారు సైతం లోకేష్‌కు ప్రాధాన్యత ఇస్తున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. లోకేష్ రాజకీయంగా బలపడటం రాష్ట్రంలో తమ ప్రయోజనాలకు అనుగుణంగానే ఉంటుందన్న అభిప్రాయంలో బిజెపి అగ్రనేతలు

వివరాలు2లో..

# రాయలసీమలోని ప్రతి ఎకరాకూ నీళ్లు

- బ్లాక్ చైన్ టెక్నాలజీలో భూ రికార్డులు
- రాయలసీమలోని ప్రతి ఎకరాకూ నీళ్లు
- కరెంట్ ఛార్జీలు ఇప్పుడే తగ్గించలేం
- మీ భూమి-మీ హక్కు' గ్రామ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



కర్నూలు : ఈ ఏడాది డిసెంబర్‌లోపు భూ సమస్యలన్నీ పరిష్కారి స్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. రాయలసీమలోని ప్రతి ఎకరాకూ నీళ్లు ఇవ్వాలని సంకల్పించామని తెలిపారు. సోమవారం ఆయన నంద్యాల జిల్లా డోన్ మండలం కొత్తబురుజులో నిర్వహించిన 'మీ భూమి-మీ హక్కు' గ్రామ సభలో మాట్లాడారు. తప్పులు లేకుండా పాసుపుస్తకాలు ఇవ్వడం తన బాధ్యతన్నారు. గత ప్రభుత్వంలో మంత్రి తన అనుచరులకు ఇతరుల భూమిని ఇచ్చారంటే, వారి ఆక్రమణలు అర్థం అవుతాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో 3.90 కోట్ల ఎకరాల భూములు ఉంటే, 1.95 కోట్ల ఎకరాలను 22 ఎ, ఎస్టేట్, ఇనాం భూములుగా పెట్టేశారని అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి భూములు కాజేసినా అడిగే దిక్కులేకుండా చేశారని, ఫొటోల పిచ్చితో జీవితాలతో ఆడుకునే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. దుర్మార్గ పనిని సరిచేయడానికి 20 నెలలుగా తాము ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం సమయం తీసుకుని అన్నిటినీ సరిచేస్తామని, రాబోయే రోజుల్లో రికార్డులు తారుమారు చేయకుండా పక్కాగా ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. బ్లాక్ చైన్

వివరాలు2లో..

# విద్యారంగాన్ని ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానించాలి: మోదీ



**వెబినార్‌లో ప్రసంగిస్తున్న ప్రధాని**

ఢిల్లీ: దేశ విద్యారంగాన్ని ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానించే ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. కృత్రిమ మేధ, ఆటోమేషన్ వంటి రంగాలపై మరింతగా దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరముందని ఆయన నొక్కి చెప్పారు. బడ్జెట్ అనంతరం దిల్లీలో సోమవారం ఏర్పాటు చేసిన వెబినార్‌లో మోదీ ప్రసంగించారు. "మా ప్రభుత్వ సంకల్పానికి కేంద్ర బిందువు ప్రజల ఆకాంక్షల్ని పూర్తి చేయడమే. విద్య, నైపుణ్యాభివృద్ధి, వైద్య, పర్యాటక, క్రీడా, సాంస్కృతిక రంగాలు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రధాన మార్గాలు. వైజ్ఞానిక, సాంకేతిక పరిజ్ఞాన, ఇంజినీరింగ్, గణిత (స్టెమ్) రంగం కూడా అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఆయుష్మాన్ భారత్ యోజన, ఆరోగ్య మందిర్ పథకాలతో ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేశాం. సేవా రంగంలో కొత్త శిక్షణా పద్ధతులు పెంపొందించాలని నేను అభ్యర్థిస్తున్నాను.ఆయుష్మాన్ భారత్ పథకం కింద ఏర్పాటు చేసిన వెల్‌నెస్ కేంద్రాలతో గ్రామీణ ప్రాంతాలకు వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చాం. కొన్నేళ్లుగా దేశ వైద్య మౌలిక సదుపాయాలు మరింత అభివృద్ధి చెందాయి. ఆరోగ్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం

వివరాలు2లో..

**సరిపడా నిల్వలున్నాయ్..**

# పెట్రో ధరలు పెరగవ్

**సరిపడా నిల్వలున్నాయ్**
**కేంద్రం స్పష్టీకరణ**



# పెరగనున్న గరిష్ట ఉష్ణోగ్రతలు



# 'గల్ఫ్'లో కోటిమంది ఇండియన్లు



- ఇప్పటివరకు స్వదేశానికి 67 వేల మంది
- మిగిలిన వారి భద్రతపై ఎప్పటికప్పుడు ప్రధాని మోదీ సమీక్షలు
- లోక్‌సభ వేదికగా కేంద్ర మంత్రి జైశంకర్ ప్రకటన

# కల్తీ దందా

**రూ. 21.91 లక్షల విలువైన 5 వేల లీటర్ల నూనె, 5 వేల కిలోల గోధుమ పిండి సీజ్**



ప్రజాస్వామ్యం
తెలుగు దినపత్రిక
మంగళవారం10 మార్చి 2026

## విజయ్‌కు సీబీఐ నుంచి పిలుపు

మొదటి పేజీ తరువాయి

మంగళవారం విచారణకు హాజరు కావాలని కోరుతూ విజయ్‌కు సీబీఐ అధికారులు నోటీసులు పంపారు. గత సంవత్సరం సెప్టెంబర్ 27న కరూర్‌లో నిర్వహించిన ప్రచారసభ తొక్కిసలాట జరిగి దాదాపు 41 మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే సీబీఐ విచారణకు హాజరుకావాలని టీవీకే అధినేతకు నోటీసులు జారీ చేసింది. కాగా కరూర్ కేసులో విచారణలో భాగంగా విజయ్ ఇప్పటికే పలుమార్లు ఢిల్లీలోని దర్యాప్తు కార్యాలయానికి హాజరయ్యారు. ఇప్పటివరకు తాము సేకరించిన ఆధారాలపై విజయ్ స్పష్టత నివ్వాల్సి ఉండడంతో ఆయనకి మరోసారి నోటీసులు జారీ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ర్యాలీ సమయంలో జనసమూహ నిర్వహణ ఏర్పాట్లు, ఈవెంట్ వేదికకు మంజూరుచేసిన అనుమతులు, టీవీకే పార్టీ, తమిళనాడు వాదనలపై దర్యాప్తు చేస్తున్నామన్నారుసీబీఐ నోటీసులపై స్పందించిన టీవీకే అధినేత విజయ్ అధికారులకు లిఖితపూర్వక సమాధానం పంపారు. ప్రస్తుతం ఉన్న బిజీ షెడ్యూల్, ఇతర కారణాల వల్ల మంగళవారం జరగాల్సిన విచారణకు హాజరు కాలేనని విజయ్ స్పష్టం చేశారు. విచారణకు సిద్ధమవ్వడానికి, హాజరు కావడానికి తనకు కనీసం 10 రోజుల సమయం కావాలని సీబీఐని కోరారు. గడువు ముగిసిన తర్వాత విచారణకు తప్పకుండా హాజరవుతానని విజయ్ తన లేఖలో పేర్కొన్నారు.

## ఢిల్లీ లిక్కర్ కేసులో మళ్లీ నోటీసులు

మొదటి పేజీ తరువాయి

నోటీసులు జారీ చేసూ సమాధానాలు కోరింది. తదుపరి విచారణను మార్చి 16వ తేదీకి వాయిదా వేసింది. సీబీఐ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మోహతా వాదనలు వినిపించారు. ఇందులో భాగంగా ధర్మాసనం కేజ్రీవాల్, కవిత, సిసోడియాతో పాటు మిగిలిన నిందితులందరికీ నోటీసులు జారీ చేసింది. సీబీఐ దాఖలు చేసిన ఈ రివిజన్ పిటిషన్‌పై వివరణ ఇవ్వాలని ఆదేశించిందివిచారణ సందర్భంగా సీబీఐ తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ విచారణాధికారిపై కోర్టు చేసిన వ్యాఖ్యలు దర్యాప్తు సంస్థల మనోధైర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన హైకోర్టు, దర్యాప్తు సంస్థ, విచారణాధికారిపై ట్రయల్ కోర్టు చేసిన ప్రతికూల వ్యాఖ్యలపై స్టే విధిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. అంతేకాకుండా, సీబీఐ కేసులో నిందితులు విడుదలయ్యారు కాబట్టి ఈడీ దాఖలు చేసిన మనీ లాండరింగ్ కేసు విచారణను కూడా నిలిపివేయాలని నిందితుల తరపు న్యాయవాదులు కోరగా.. హైకోర్టు భిన్నంగా స్పందించింది. సీబీఐ రివిజన్ పిటిషన్‌పై నిర్ణయం తీసుకునే వరకు మనీ లాండరింగ్ కేసు విచారణను వాయిదా వేయాలని ట్రయల్ కోర్టుకు సూచించింది. తదుపరి విచారణను వచ్చే మార్చి 16కి వాయిదా వేసింది.

## మంత్రివర్గంలో భారీ మార్పులు ?

మొదటి పేజీ తరువాయి

ఉన్నట్లు సమాచారం. వారి సూచనల మేరకే రాజకీయంగా మరింత బలోపేతమయ్యే కసరత్తును కూడా ఆయన ప్రారంభించినట్లు చెబుతున్నారు. కొద్దిరోజులుగా టిడిపి ఎమ్మెల్యేలను, వారి కుటుంబ సభ్యులను లోకేష్ వ్యక్తిగతంగా కలుస్తుండటం, తన నివాసంలో వారితో మాట్లాడి వ్యక్తిగతంగా హామీలు ఇవ్వడం కూడా దీనిలో భాగమనే చెబుతున్నారు. మరోవైపు రాష్ట్ర మంత్రివర్గంలో లోకేష్ ఇప్పటికే రెండోస్థానంలో ఉన్న సంగతి తెలిసిందే. జనసేన అధినేత పవన్ కల్యాణ్ డిప్యూటీ సిఎంగా ఉన్నప్పటికీ అధికార కేంద్రీకరణ లోకేష్ వద్దే ఎక్కువగా ఉందని, ఆయన కార్యాలయం నుండే ప్రభుత్వానికి చెందిన కీలక కార్యక్రమాలు జరుగుతున్నాయని వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉగాదికి విస్తరణ జరిగితే ఆ తరువాత పరిణామాలు ఎలా ఉంటాయన్నది చూడాల్సి ఉంది.

### కల్తీ దందా

హైదరాబాద్, : సామాన్యుల ప్రాణాలతో చెలగాటమాడుతూ, అక్రమ సంపా దనే లక్ష్యంగా కల్తీ వ్యాపారం దందా చేస్తు న్న ఓ తండ్రీకొడుకుల బాగోతమిది. ప్రజ లు నిత్యం వినియోగించే వంట నూనె, గోధుమ పిండిని ఇష్టారాజ్యంగా కల్తీ చేస్తున్న ఆ తండ్రీకొడుకులను మాదాపూర్ స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ (ఎస్వోటీ) పోలీసులు సోమవారం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి భారీస్థాయిలో కల్తీ సరుకును, తయారీ యంత్రాలను స్వాధీనం చేసుకుని కటకటాల వెనక్కి నెట్టారు. శేరిలిం గంపల్లి పరిధిలోని వట్టినాగులపల్లి ఇందిరమ్మ కాలనీలో ఉన్న శ్రీ జస్నాత్ ట్రేడర్స్ అనే దుకాణంపై ఎస్వోటీ పోలీసులు సోమవారం ఆకస్మికంగా దాడి చేశారు. రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన భన్వర్ రామ్ జాట్ (46), అతని కుమారుడు అశోక్‌కుమార్ ఇక్కడ గుట్టుచప్పుడు కాకుండా కల్తీ దందా సాగిస్తున్నట్లు గుర్తించారు. మార్కెట్‌లో గడువు తీరిన వివిధ కంపెనీల వంట నూనెలను వీరు చౌకగా సేకరిస్తున్నారు. పాడైపోయిన ఆ నూనెను సోయా బీన్ నూనెతో కలిపి ప్రత్యేకంగా ఫిల్టర్ చేసి, మళ్లీ ప్రసిద్ధ బ్రాండ్ల పేర్లతో ఆకర్షణీయంగా ప్యాక్ చేసి మార్కెట్లోకి వదులుతున్నట్లు పోలీసుల విచారణలో బట్టబయలైంది. నూనెలతో పాటే నిత్యం ఇళ్లలో రోటీల కోసం వాడే గోధుమ పిండిని సైతం వీరు అంటగడుతున్నట్లు పోలీసుల దాడుల్లో వెలుగుచూ సింది. ఎస్వోటీ పోలీసులు జరిపిన ఈ మెరుపుదాడిలో కళ్లు చెదిరే స్థాయిలో కల్తీ సరుకు పట్టుబడింది. సుమారు రూ. 10.55 లక్షల విలువైన 5,026 లీటర్ల కల్తీ వంట నూనె, రూ. 3.11 లక్షల విలువైన 5,192 కిలోల కల్తీ గోధుమ పిండిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారువీటితో పాటు కల్తీకి ఉపయోగిస్తున్న ఆయిల్ ఫిల్టర్ మెషిన్, గోధుమ ఫిల్టర్ మెషిన్, ప్యాకింగ్ మెషిన్లు, వేయింగ్ మెషిన్లతో పాటు సరుకు రవాణాకు వాడే ఒక టెంపో చేసుకున్న ఈ కల్తీ నూనె, గోధుమ పిండి, యంత్రాలు, వాహనం మొత్తం విలువ సుమారు రూ. 21,91,980 ఉంటుందని అంచనా వేశారప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్న నిందితులు భన్వర్ రామ్ జాట్, అశోక్ కుమార్‌లను అదుపులోకి తీసుకుని తదుపరి విచారణ నిమిత్తం గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు.

# భగ్గుమంటున్న కాలం

న్యూఢిల్లీ, మార్చి 9: పశ్చిమాసియాలో ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ ఆపరేష న్ ఎపిక్ ఫ్యూరీ– పేరుతో పదిరోజులుగా సాగిస్తున్న యుద్ధం చమురు సంక్షోభాన్ని తెచ్చింది. సోమవారం క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్ ఒక్కంటికి 110 డాలర్లు చేరుకుం ది. యుద్ధం మొదలైన తర్వాత చమురు ధరలు ఇప్పటికే 42 శాతం పెరిగాయి. ఇది 120 డాలర్లకు ఎగబాకినా ఆశ్చర్యంలేదని పరిశీలకులు చెబుతున్నారు. దీంతో మనదేశంలో కొన్ని రసాయనాలు, పేయింట్స్, టైర్లు తదితరాల ధరలు పెరిగే ఆస్కారముంది. మరోవైపు రూపాయి మారకం విలువ డాలర్‌తో పోల్చితే 92.35.. కనిష్ఠ స్థానానికి పడిపోయింది. దీనితో దేశ ఆర్థిక వ్యవస్థపై పెనుభారం పడనుంది. పెరుగుతున్న చమురు ధరలతో ప్రపంచ వ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు అతలాకుతలం అవుతున్నాయి. తన అవసరాల్లో 90 శాతం వరకు ఎల్పీజీని భారత్ దిగుమతి చేసుకుంటుంది. హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడం వల్ల సమస్య తలెత్తింది. క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడం వల్ల వాణిజ్యం కుదేలవ్వడంతో పాటు ద్రవ్యోల్బణం భయాలు పొంచిఉన్నాయి. వంట గ్యాస్ ధరలు పెరిగి సామాన్యుల ఇళ్లలో మంటలు రేగనున్నాయి. గల్ఫ్ నుంచి ఇదేవిధంగా చమురు దిగుమతికి ఆటంకాలు కొనసాగితే, పెట్రోలు, డీజిల్ ధరలు పెరగకుండా ప్రభుత్వం మార్గాంతరాలు అన్వేషించక తప్పదుభారత వినియోగదారుల ప్రయోజనాలే మాకు ముఖ్యం, ఎప్పుడు కూడా మా ప్రాధా న్యత ఇదే' అని సోమవారం పార్లమెంట్‌లో విదేశాంగ మంత్రి ఎస్ జయశంకర్ స్పష్టం చేశారు. ప్రపంచ దేశాలు చమురు సంక్షోభంలో చిక్కుకోకుండా ఉండేందుకు.. ఇజ్రాయెల్ ఇకపై ఇరాన్ రీఫైనరీ లపై దాడులు ఆపాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భావిస్తున్నారు. వంట గ్యాస్ కొరత రానున్నదనే ఊహాగానాల మధ్య ఉత్తరాదిలోని పలు నగరాల్లో అప్పుడే బ్లాక్ మార్కెట్ మొదలైనట్టు వార్తలు వస్తున్నాయి. కొందరు వ్యాపారులు ఒక్కో వంట గ్యాస్ సిలిండర్‌ను 1,500లకు విక్రయిస్తున్నట్టు ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. నోయిడా, ఉత్తరప్రదేశ్‌లోని సీతాపూర్ జిల్లాలో ఖాళీ సిలిండర్లు పట్టుకొని జనం బారులుతీరుతున్నారు. దేశంలో ఎల్పీజీ సంక్షోభం ఏమీలేదని ప్రభుత్వం స్పష్టంచేసినా ఉత్తరాదిలో.. కొరత ఏర్పడుతుందేమోనన్న భయం మొదలైంది.

## ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ

మొదటి పేజీ తరువాయి

అయిన తండ్రికి జీవితకాలం విశ్వాసపాత్రుడిగా ఉన్నారు. ఆయనకు దేశానికి నిజమైన కాపలాదారు అనే పేరుండేది. ఖమేనీ ఆరుగురి సంతానంలో ఈయన రెండో కుమారుడు. ఆయనెప్పుడూ క్షేత్రస్థాయి రాజకీయాల్లో నేరుగా పాల్గొనకపోయినా, తెర వెనుక చక్రం తిప్పేవారు. అధికారిక పదవులు చేపట్టకుండానే ఇరాన్ భద్రతా విభాగాలపై పట్టు సాధించారు. ముఖ్యంగా రివల్యూషనరీ గార్డ్స్ (ఐఆర్జీసీ)తో ఆయనకు బలమైన సంబంధాలు ఉన్నాయి. మతపరంగా ఆయనొక హోదా కూడా పొందారు. అయితే, సుప్రీం లీడర్ పదవికి అవసరమైన 'అయతుల్లా' స్థాయి ఆయనకు లేదనే చర్చ నడుస్తోంది. దీనిపై ఇరాన్ మత పెద్దల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆ దేశ ప్రెసిడెంట్ మసౌద్ పెజెష్కియా న్‌తోపాటు ఆయన వర్గీయులు కూడా అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి వంశపారంపర్య పాలన, రాచరిక వ్యవస్థ పునరావృతం అవుతున్నదనే ఆ వర్గం ఆందోళన వ్యక్తం చేస్తున్నది. గల్ఫ్ దేశాలపై ఇక దాడులు ఉండవని దేశ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ ప్రకటించిన, కొద్ది సమయంలోనే 'అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్' మొజ్తబా ఖమేనీని దేశ సుప్రీం లీడర్‌గా ప్రకటించింది. మరోవైపు, గల్ఫ్ దేశాలపై దాడులూ కొనసాగుతూనే ఉన్నాయి. ఈ పరిణామాలను బట్టి మసౌద్ వ్యాఖ్యలకు పెద్దగా ప్రాధాన్యం లేదని విశ్లేషకులు పేర్కొంటున్నారు. పెరుగుతున్న మృతుల సంఖ్యఇజ్రాయెల్, అమెరికా చేస్తున్న దాడుల వల్ల ఇరాన్‌లో మరణాల సంఖ్య 2,400కి చేరుకున్నట్లు సమాచారం. ఒక్క మినాబ్ పాఠశాలపై జరిగిన దాడిలోనే 170 మంది విద్యార్థినులు మరణించడం గమ నార్హం. లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరుపుతున్న దాడుల్లో ఇప్పటివరకు 394 మంది మరణించారు. వీరిలో 83 మంది పిల్లలు. మరోవైపు, ఇజ్రాయెల్‌లోనూ ఇప్పటివరకు 14 మంది పౌరులు మరణించారు. మొత్తంగా యుద్ధం కారణంగా మరణించిన అమెరికన్ సైనికుల సంఖ్య 28కి చేరిందిఎక్కువకాలం నిలబడలేరు..ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌గా ఎంపికైన మొజ్తబా ఖమేనీ ఒక బలహీనమైన నేత. ఆయన నియామకం నాకు ఆమోదయోగ్యం కాదు. ఇరాన్ నాయకత్వ ఎంపికలో అమెరికా ప్రమేయం ఉండాలి. మా ఆమోదం లేని నాయకుడు ఆ పదవిలో ఎక్కువ కాలం నిలబడలేడు. తమకు నచ్చని వ్యక్తిని నియమిం చుకుంటే, మేం యుద్ధాన్ని మరింత ఉధృతం చేస్తాం. అలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే అమెరికాకు ఆమోదయోగ్యమైన వ్యక్తినే ఎంపిక చేయాలి. ఇరాన్ అధినాయకత్వంలో ఒకరి తర్వాత ఒకరు మరణిస్తున్నారు. కొత్త సుప్రీం లీడర్‌కు కూడా అదే గతి పడుతుందేమో?

# రాయలసీమలోని ప్రతి ఎకరాకూ నీళ్లు

మొదటి పేజీ తరువాయి

టెక్నాలజీలో భూ రికార్డులు పెడితే ఎవరు తప్పు చేసినా గుర్తుపట్టెయ్యవచ్చన్నారు. డిసెంబర్ నాటికి వంద శాతం తప్పులను సవరించి భూములను రైతుల పేరుతో ఎక్కిస్తామని ప్రకటించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేస్తామన్నారు. హంద్రీ–నీవా కాలువను వెడల్పు చేసి కుప్పం వరకు నీళ్లు ఇచ్చామని తెలిపారు. రాయలసీమను రతనాల సీమగా చేస్తామని, ఇక్కడ పండించే ఉద్యాన పంటలను దేశ, ప్రపంచ స్థాయికి పంపిస్తామన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా చేస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రూ.30 వేల కోట్లు ఇవ్వడానికి సిద్ధపడిందని, మరో రూ.70 వేల కోట్ల పెట్టుబడులు తెస్తామని తెలిపారు. రైతులు అప్పుల పాలు కాకుండా చేయూతనిస్తామన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, అయితే ఇప్పుడే తగ్గించలేమని, అప్పులన్నీ తీరాలని తెలిపారు. త్వరలోనే సంజీవని పథకం తెచ్చి రెండున్నర లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. రాష్ట్ర ఖజానాలో డబ్బులు లేవని, రాష్ట్రం అప్పుల్లో ఉందని, అయినా సూపర్ సిక్స్ పథకాల అమలుకు నిరంతరం కష్టపడతామని అన్నారు. ఇద్దరు, ముగ్గురు పిల్లలు ఉంటే, పిల్లల పెంపకానికి పురుష ఉద్యోగులకు కూడా రెండు నెలల సెలవు ఇస్తామని తెలిపారు. మత విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తే, వెంకటేశ్వర స్వామికి అపచారం చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. మసీదులను, చర్చలను గౌరవిస్తామని, మతసామరస్యాన్ని కాపాడుతామని అన్నారు. రెండు 20 నెలల్లో ఆరు లక్షలా 58 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. అనంతరం రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను ముఖ్యమంత్రి చంద్రబాబు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, పయ్యావుల కేశవ్, బిసి జనార్ధన్ రెడ్డి, ఫరూక్, ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, సిసిఎల్ఎ జయలక్ష్మి, జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.నా భూమిని మాజీ మంత్రి బుగ్గన అనుచరులు కబ్జా చేశారంటూ ముఖ్యమంత్రికి రైతు ఫిర్యాదు ప్యాపిలి మండలం పూదొడ్డికి చెందిన రైతు రామచంద్ర తన నాలుగు ఎకరాల పొలాన్ని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అనుచరులు కబ్జా చేశారంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఫిర్యాదు చేశారు. దీనిపై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# 'గల్ఫ్'లో కోటిమంది ఇండియన్లు

న్యూఢిల్లీ, మార్చి 9: పశ్చిమాసియాలో యుద్ధం తీవ్రరూపం దాల్చుతున్న తరుణంలో గల్ఫ్ దేశాల్లో ఉన్న భారతీయుల సంఖ్య, వారి భద్రతపై సోమవారం కేంద్ర ప్రభుత్వం కీలక వివరాలు వెల్లడించింది. సోమవారం లోక్‌సభలో కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రసంగిస్తూ.. 'గల్ఫ్ దేశాల్లో ప్రస్తుతం కోటి మంది భారతీయులు నివసిస్తున్నారు. వారంతా అక్కడ ఉద్యోగాలు చేస్తున్నారు. వివిధ రంగాల్లో ఉపాధి పొందుతున్నారు. ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికా మధ్య ఉద్రిక్తతలు పెరిగినందున, ఆయా దేశాల నుంచి ఇప్పటివరకు 67 వేల మంది భారతీయులు సురక్షితంగా స్వదేశానికి తిరిగి వచ్చారు. మిగిలిన భారతీయులకు ప్రస్తుతం పశ్చిమాసియాలో ఎలాంటి ముప్పు లేదు' అని ప్రకటించారు. భారతీయుల భద్రతపై ప్రధాని మోదీ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. అవసరం అనుకుంటే, భారతీయులందరినీ ఇక్కడికి తీసుకొచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు.9 వేల మంది తరలింపునకు చర్యలఇరాన్‌లో ప్రస్తుతం 9 వేల మంది భారతీయులు ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. యుద్ధం ప్రారంభం కావడానికి ముందే, ఇక్కడి ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, ఈ 9 వేల మంది అక్కడే ఉండటానికి మొగ్గు చూపారు. వీరిలో అత్యధికులు జమ్మూ కశ్మీర్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన వారే. వీరంతా రాజధాని టెహ్రాన్ నగరానికి 150 కిలోమీటర్ల దూరంలోని కోమ్ నగరంలో నివసిస్తున్నారు. ఇరాన్ తన గగనతలాన్ని మూసివేయడంతో, వారిని రోడ్డు మార్గం ద్వారా ఆర్మేనియా లేదా తుర్క్మెనిస్తాన్ దేశాలకు తరలించాలని భారత ప్రభుత్వం భావిస్తోంది. అక్కడి నుంచి విమానాల్లో ఇండియాకు చేర్చే మార్గాలను అన్వేషిస్తున్నది.

# సరిపడా నిల్వలున్నాయ్.. పెట్రో ధరలు పెరగవ్

దిల్లీ: దేశంలో పెట్రో ధరలు ఇప్పటికిప్పుడు పెరగబోవని కేంద్ర ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. చమురు కంపెనీలవద్ద సరిపడా నిల్వలున్నాయని వెల్లడించాయి. ప్రపంచ చమురు మార్కెట్లను నిశితంగా పరిశీలిస్తున్నామని, అయినా పెట్రో ధరలను పెంచబోమని, కొంతకాలంపాటు ప్రస్తుత ఒత్తిడిని చమురు కంపెనీలు భరిస్తాయని వివరించాయి. వచ్చే 6 నుంచి 8 వారాల వరకూ సరిపడినంతగా ముడి చమురు, శుద్ధి చేసిన పెట్రో నిల్వలున్నాయని వెల్లడించింది.గ్యాస్ బుకింగ్ వ్యవధి పెంపఎల్పీజీ సిలిండర్ల బుకింగ్ వ్యవధిని కేంద్ర ప్రభుత్వం పెంచింది. ప్రస్తుతమున్న 21 రోజుల వ్యవధిని 25 రోజులకు పెంచుతూ సోమవారం నిర్ణయాన్ని వెలువరించింది. సిలిండర్ల నిల్వలను నియంత్రించడం, వాటిని సమానంగా పంపిణీ చేయడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. మన దేశంలో సగటున ఒక కుటుంబం ఏడాదికి 7 నుంచి 8 సిలిండర్లను వినియోగిస్తోంది. 6 వారాల కంటే ముందు దాదాపుగా ఎవరికీ సిలిండర్ అవసరం రాకపోవచ్చని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఎల్పీజీ నిల్వలూ సరిపడా ఉన్నాయని వెల్లడించాయిఎరువుల నిల్వలూ ఉన్నాయిరానున్న ఖరీఫ్ సీజనుకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ఏఐ) వెల్లడించింది. అయితే గ్యాస్ సరఫరాలో కోత, ప్రస్తుత భౌగోళిక ఉద్రిక్తతలు స్థానికంగా యూరియా ఉత్పత్తిపై ఆందోళనలను రేకెత్తిస్తున్నాయని పేర్కొంది. యూరియా దిగుమతి వ్యయమూ ఇబ్బందికరమేనని అభిప్రాయపడింది. 'ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఎరువులు ఖరీఫ్‌కు సరిపోతాయి. అయితే దిగుమతి చేసుకునే ఎరువులపైనే ఆందోళన ఉంది' అని ఎఫ్ఏఐ డైరెక్టర్ జనరల్ చౌధరి సురేశ్ కుమార్ తెలిపారు. అధికారిక లెక్కల ప్రకారం.. ప్రస్తుతం 2 నెల 6వ తేదీ నాటికి 177.31 లక్షల టన్నుల ఎరువుల నిల్వలున్నాయి. ఇందులో 59.30 లక్షల టన్నుల యూరియా, 25.13 లక్షల టన్నుల డీఏపీ, 55.87 లక్షల టన్నుల ఎన్‌పీకేఎస్ నిల్వలున్నాయి.

## పెరగనున్న గరిష్ట ఉష్ణోగ్రతలు

అమరావతి : తెలుగు రాష్ట్రాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు రానున్న రెండు రోజులపాటు రెండు నుంచి మూడు డిగ్రీల సెల్సియస్ వరకూ పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రాలు వెల్లడించాయి. ఆంధ్రప్రదేశ్ యానాంలో దిగువ ట్రోపో ఆవరణంలో ఈశాన్య, నైరుతి గాలులు వీస్తున్నాయని, వీటి ఫలితంగా రానున్న రెండు రోజుల పాటు యానాం, రాష్ట్రంలోని ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమల్లో పొడివాతావరణం ఏర్పడే అవకాశం ఉందని అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 34 నుంచి 37 డిగ్రీల వరకూ నమోదవుతున్నాయి. ఈ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు రానున్న రెండు రోజుల్లో పెరిగే అవకాశం ఉందని, తదుపరి 4 రోజులపాటు ఇదే పరిస్థితి ఉంటుందని వాతావరణ కేంద్రం పేర్కొంది. మార్చి ప్రారంభంలోనే ఉష్ణోగ్రతల తీవ్రత అధికంగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున ఆ ప్రభావం నుంచి బయటపడేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. తెలంగాణలోనూ రానున్న మూడు రోజుల పాటు పొడివాతావరణం ఏర్పడే అవకాశం ఉందని, గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

## విద్యారంగాన్ని ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానించాలి: మోదీ

మొదటి పేజీ తరువాయి

ఉన్నప్పుడే యువశక్తి దేశ శక్తిగా మారుతుంది. 'ఖేలో ఇండియా' వంటి కార్యక్రమాలు దేశ క్రీడా రంగానికి శక్తినిచ్చాయి. కొత్తగా రూపొందించిన జాతీయ విద్యా విధానం మార్కెట్ డిమాండ్లకు అనుగుణమైన పాఠ్య ప్రణా ళికకు పునాది వేస్తుంది. యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్ రంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది" అని మోదీ వ్యాఖ్యానించారు. నేపాల్ నేతలను అభినందించిన మోదీ నేపాల్ ఎన్నికల్లో విజయం సాధించినందుకు రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ (ఆర్ఎస్‌పీ) ఛైర్మన్ రబీ లామిఛానె, సీనియర్ నేత బాలేంద్ర షాలను ప్రధాని నరేంద్రమోదీ అభినందించారు. సోమవారం వారితో ఆయన ఫోన్లో మాట్లాడారు. పరస్పర పురోగతి, ఇరుదేశాల శ్రేయస్సు లక్ష్యంగా కలిసి పనిచేయడానికి భారత్ కట్టుబడి ఉందని తెలిపారు. ఉమ్మడి ప్రయత్నాలతో ఇరుదేశాల సంబంధాలు రాబోయే ఏళ్లలో సమున్నత ఎత్తులకు చేరుకుంటాయని ఆశాభావం వ్యక్తంచేశారు. కొత్త ప్రభుత్వానికి శుభాకాంక్షలు చెప్పినట్లు 'ఎక్స్' వేదికగా తెలిపారు.

## 25 రోజుల తర్వాతే గ్యాస్ బుకింగ్ -



న్యూఢిల్లీ : 25 రోజుల తరువాతే గ్యాస్ రీ ఫిల్ బుకింగ్ చేసుకోవాలని కేంద్రప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దేశంలో నెలకొన్న గ్యాస్ కొరతతో సిలిండర్ బుకింగ్ వ్యవధిని పెంచుతున్నట్లు పేర్కొంది. ఇప్పటివరకూ 21 రోజుల తరువాత రీఫిల్ బుక్ చేసుకోవచ్చుననే నిబంధన ఉంది. ఆ నిబంధనను కేంద్రం సవరించింది. రీ ఫిల్ బుకింగ్ గడువును 25 రోజులకు పొడిగించడం ద్వారా ప్రభుత్వం బుకింగ్‌లను నియంత్రిస్తోంది. పూర్తిస్థాయిలో గ్యాస్ నిల్వలు ఉన్నాయని చెబుతోన్న కేంద్రం మరోవైపు బుకింగ్ సమయాన్ని అమాంతం పెంచడం గృహ వినియోగదారులను మరింత ఆందోళనకు గురిచేస్తోంది. గతంలో 55 రోజులకోసారి బుక్ చేసుకునేవారు సైతం ప్రస్తుత పరిస్థితుల్లో 15 రోజులకే బుక్ చేస్తున్నారని, అందువల్లే గడువు పెంచుతున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే గృహ వినియోగదారులకు వంట గ్యాస్ సిలిండర్‌పై రూ.60, వాణిజ్య సిలిండర్‌పై రూ.114.5 భారం వేసిన సంగతి తెలిసిందే. గ్యాస్ కొరత, ధరల పెంపు నేపథ్యంలో కమర్షియల్ గ్యాస్ వినియోగించే హోటళ్లు, రెస్టారెంట్లు ధరలను మరింత పెంచే అవకాశముందని వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.

## ప్రధాన ఎన్నికల కమిషనర్‌పై అభిశంసన !

న్యూఢిల్లీ : ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) జ్ఞానేష్ కుమార్‌పై రాబోయే రోజుల్లో అభిశంసనా తీర్మానాన్ని ఇండియా బ్లాక్ పార్టీలు ప్రవేశపెట్టే అవకాశం వుంది. కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన పార్లమెంట్‌లో ఆయన కార్యాలయంలో జరిగిన ఇండియా బ్లాక్ సమావేశంలో తృణమూల్ కాంగ్రెస్ నేత శతాబ్ది రారు ఈ అంశాన్ని ప్రస్తావించినట్లు సంబంధిత శ్రేణులు తెలిపాయి. జ్ఞానేష్ కుమార్‌పై అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు తదుపరి చర్య తీసుకోవడం ప్రతిపక్షాలకు కీలకమని రారు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఈ సూచనతో ఇతర ప్రతిపక్ష నేతలు కూడా ఏకీభవించారని ఆ వర్గాలు తెలిపాయి. తీర్మానాన్ని తృణమూల్ కాంగ్రెస్ ప్రతిపాదించనుండగా, తీర్మానం రూపకల్పనపై ప్రతిపక్షాలు కసరత్తు చేస్తున్నాయి. పార్లమెంట్ ఉభయ సభల్లో ఏ సభలో తీర్మానాన్ని్ని అవసరమైన సంఖ్యాబలం తమకు వుందని సీనియర్ ప్రతిపక్ష నేత ఒకరు తెలిపారు. బెంగాల్‌లో ఎస్ఐఆర్ సందర్భంగా లక్షలాదిగా ఓటర్ల పేర్లను తొలగించడంపై అధికార, ప్రతిపక్షాలు నిరసన తెలుపుతున్నారు. తొలగింపు క్రమం ఇలా..రాజ్యాంగంలోని 324(5) అధికరణ ప్రకారం, సుప్రీం కోర్టు జడ్జి మాదిరిగానే పార్లమెంటరీ అభిశంసనా తీర్మానం ద్వారా సిఇసిని తొలగించవచ్చు.

# విజయనగరం జేఎన్టీయూ జీవీలో ఎసెంట్రా-2కె26

### ఘనంగా ప్రారంభించిన వీసీ ప్రొ.వీవీ సుబ్బారావు

విజయనగరం: (ప్రజాస్వామ్యం) విజయనగరం:ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, కృత్రిమ మేధస్సు వంటి ఆధునిక సాంకేతిక రంగాలలో నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్తులో మంచి అవకాశాలు పొందవచ్చని జేఎన్టీయూ జీవీ వైస్ ఛాన్సలర్ ప్రొ.వీవీ సుబ్బారావు అన్నారు. అలాగే ఇలాంటి సాంకేతిక ఉత్సవాలు విద్యార్థులలో సృజనాత్మకత, పరిశోధనాత్మక దృక్పథం మరియు ఆవిష్కరణా సామర్థ్యాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. Jawaharlal Nehru Technological University--Gurajada Vizianagaram" అనుబంధంగా ఉన్న ఇంజినీరింగ్ కళాశాలలోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జుజజుచీ=ూ-2ఖ26 సాంకేతిక ఉత్సవం నిర్వహించారు. ూదీ-×× ఆడిటోరియంలో సోమవారం ఉదయం 10.00 గంటలకు ఈ కార్యక్రమాన్ని వైస్ ఛాన్సలర్ ప్రొ.వీవీ సుబ్బారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ ఇంజినీరింగ్ కళాశాలల నుండి విద్యార్థులు, అధ్యాపకులు




పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సాంకేతిక పోటీలు నిర్వహణ

రెండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవంలో టెక్నికల్ పేపర్ ప్రజెంటేషన్స్, పోస్టర్ ప్రజెంటేషన్స్, ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్స్ మరియు వివిధ సాంకేతిక పోటీలు నిర్వహించబడుతున్నాయి. జనరల్ నాలెడ్జ్, ఆప్టిట్యూడ్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, క్విజ్ ఈ విభాగాల్లో పోటీలు



నిర్వహించారు. రెండు రౌండ్లలో ఈ పోటీలు నిర్వహించారు. విజేతలకు అవార్డుతోపాటు జేఎన్టీయూజీవీ సర్టిఫికెట్ సైతం అందజేనున్నారు.

ఎసెంట్రా-2కె26 ఛైర్మన్‌గా టీఎస్ఎన్ మూర్తి

ఎసెంట్రా-2కె26-2కె26 సాంకేతిక ఉత్సవంకు ప్రత్యేక అతిథిగా శాస్త్రవేత్త బీ వెంకట రమణ హాజరయ్యారు. గౌరవ అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ కేసీబీ రావు హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమానికి ఛైర్మన్‌గా టీఎస్ఎన్ మూర్తి వ్యవహరించగా.... కన్వీనర్‌గా కే బాబులు వ్యవహరించారు.అలాగే ఫ్యాకల్టీ కోఆర్డినేటర్‌గా ఈసీఈ విభాగం అసోషియేటివ్ ప్రొఫెసర్ డాక్టర్.బీ నళిని వ్యవహరించారు.అలాగే విద్యార్థి సమన్వయకర్తగా బీటెక్ ఫోర్త్ ఇయర్ స్టూడెంట్ ఎస్. జాహ్నవి వ్యవహరించారు.

## సముద్రాల గిరిజా ప్రసన్న కు ఉత్తమ మహిళా పురస్కారం




ప్రజాస్వామ్యం, విజయనగరం

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లో బిర్లా సైన్స్ సెంటర్ లో జరిగిన వేడుకల్లో ఉపాధ్యాయ రంగంలో గడిచిన 23 సంవత్సరాలుగా అందిస్తున్న సేవలను గుర్తించి విజయనగరం జిల్లా కేంద్రానికి చెందిన ది వైజాగ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయురాలు సముద్రాల గిరిజా ప్రసన్న కు ఉత్తమ మహిళా పురస్కారాన్ని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రదానం చేశారు .ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ చిలుముల బాల్ రెడ్డి అధ్యక్షతన పాన్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల నుంచి ఎంపిక చేసిన 20 మంది మహిళలకు పురస్కారాలు అందజేశారు. ఈ వేడుకల్లో అసోసియేషన్ అధ్యక్షులు అద్దంకి రాజా ,కాంతిరేఖ తదితరులు పాల్గొన్నారు

## కాశీ విశ్వేశ్వరస్వామిని దర్శించుకున్నప్రదీప్ నాయుడు, సిరమ్మ

కాశీ. (ప్రజాస్వామ్యం)

ఉత్తరప్రదేశ్ లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాశీ విశ్వేశ్వరుని ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వైఎస్ఆర్సిపి





జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజవర్గం సమన్వయకర్త గా!! శ్రీ మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను) గారి సతీమణి శ్రీమతి మజ్జి పుష్పాంజలి గారు, అల్లుడు నెల్లిమర్ల నియోజకవర్గం వైస్సార్ సీపియువజన విభాగం అధ్యక్షులుప్రదీప్ నాయుడు, కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ ఆదివారం నాడు కాశీ విశ్వేశ్వరుని దర్శించి పూజలు చేశారు. అనంతరం వేద పండితుల ఆశీర్వాదం పొందారు.

### సీతంలో స్వయం ఉపాధి అవకాశాల కోసం

## "ఏజెంటిక్ ఏఐ" పై ముగిసిన కార్యశాల




విజయనగరం: (ప్రజాస్వామ్యం)

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం కళాశాలలో కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఏపీఎంఎస్ఎంఈ--జేఎన్‌టీయూ-జీవీ సంయుక్త ఆధ్వర్యంలో ఈఎస్‌డీపీ ఫిబ్రవరి 13 నుండి మార్చి 9 వరకు స్వయం ఉపాధి అవకాశాల కోసం "ఏజెంటిక్ ఏఐ" కార్యాశాలను విజయవంతంగా నిర్వహించారుఈ కార్యక్రమం ర్యాంప్ పథకం కింద ప్రపంచ బ్యాంకు సహకారంతో నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి జేఎన్‌టీయూ-జీవీ విశ్వవిద్యాలయం మరియు ఎంఎస్ఎంఈ సంస్థ మార్గదర్శకత్వం అందించగా, "స్వయం ఉపాధి కోసం ఏజెంటిక్ ఏఐ" అనే అంశంపై ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఆధునిక కృత్రిమ మేధస్సు నైపుణ్యాలను అందించి, అభివృద్ధి చెందుతున్న డిజిటల్ సాంకేతిక రంగాలలో పారిశ్రామిక అవకాశాలను అన్వేషించేందుకు ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ 20 రోజుల శిక్షణా కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజినీరింగ్ విభాగానికి చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాయోగిక శిక్షణ, సాంకేతిక ప్రదర్శనలు నిర్వహించబడగా, విద్యార్థులు ఏజెంటిక్ ఏఐ వ్యవస్థల భావనలు మరియు వాటి అనువర్తనాలను అవగాహన చేసుకున్నారుకార్యక్రమం సందర్భంగా విద్యార్థులు బృందాలుగా పని చేసి అనేక వినూత్న కృత్రిమ మేధస్సు ఆధారిత ప్రాజెక్టులను అభివృద్ధి చేశారు. ముఖ్యంగా అభివృద్ధి చేసిన ప్రాజెక్టులలో కోడింగ్ ఇంటర్వ్యూ ఏజెంట్, వాయిస్ కంట్రోల్డ్ అసిస్టెన్స్ సిస్టమ్, ఏఐ ట్రిప్ ప్లానర్, స్మార్ట్ వెదర్ బేస్డ్ యాక్టివిటీ ప్లానర్, నెక్స్ట్‌హైర్ -- జాబ్ సెర్చింగ్ ఏజెంట్, వెబ్ సెర్చ్ మరియు సమ్మరైజర్, ప్రాంప్ట్ టు మెయిల్, కోడ్ ఇంటెలిజెన్స్ ఏజెంట్, పర్సనల్ క్యాలెండర్ ఏజెంట్ మరియు మ్యాథ్ సాల్వర్ బాట్ ఉన్నాయిఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు కృత్రిమ మేధస్సు ఆధారిత సమస్య పరిష్కారం, ఆటోమేషన్ మరియు తెలివైన సహాయక వ్యవస్థల అభివృద్ధి వంటి అంశాలను అన్వేషించే అవకాశాన్ని పొందారు. అదే సమయంలో విద్యార్థుల్లో సృజనాత్మకత, నవీన ఆలోచనలు మరియు పారిశ్రామిక దృక్పథం పెంపొందించబడిందిఈ కార్యక్రమం విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించేందుకు, నవీన ఆలోచనలను ప్రోత్సహించేందుకు మరియు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా వారిని తీర్చిదిద్దేందుకు ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు మరియు కార్యాశాలలు భవిష్యత్తులో కూడా నిర్వహించబడతాయని సీతం యాజమాన్యం తెలియజేసింది.




## సౌర విద్యుత్ సాంకేతికతలో మహిళలకు శిక్షణ




భీమునిపట్నం, ప్రజాస్వామ్యం వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో ఆస్ట్రేలియన్ కాన్సులేట్ జనరల్ సహకారంతో మహిళలను సౌర విద్యుత్ సాంకేతికతలో శక్తివంతం చేయడమే లక్ష్యంగా సోలార్ పివి టెక్నాలజీ శిక్షణా కార్యక్రమాన్ని భీమిలి చిన్నబజార్ లో గల జి వి ఎం సి కమ్యూనిటీ హాల్ లో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు బొల్లినేని కీర్తి మాట్లాడుతూ మహిళల సాధికారత కోసం వాసవ్య మహిళా మండలి నిరంతరం పాటు పడుతోందని, అందులో భాగంగా ఏర్పాటు చేసిన ఈ ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మొత్తం 50 మంది మహిళలు పాల్గొంటున్నారని, పద్నాలుగు రోజుల పాటు సాగే శిక్షణ అనంతరం అందరికీ గృహావరాలకు సౌర విద్యుత్ ఏర్పాటు చేయడానికి అవసరమైన కిట్లు మరియు సర్టిఫికెట్లు అందజేస్తామని ఆమె చెప్పారు. మహిళలకు సౌర విద్యుత్ సాంకేతిక పరిజ్ఞానం అందించి స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించడమే వాసవ్య మహిళా మండలి ముఖ్య ఉద్దేశమని ఆమె తెలిపారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ అబ్రహం మాట్లాడుతూ మహిళలంతా శిక్షణ ద్వారా మెళకువలు నేర్చుకోవాలని, రాబోయే రోజుల్లో సౌర విద్యుత్ ప్రాముఖ్యత పెరుగుతుందని, ఈ శిక్షణ పొందిన వారు, సౌర విద్యుత్ సంస్థలలో ఉద్యగాలు పొందే అవకాశం ఉందని తెలిపారు. మూడవ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ మాట్లాడుతూ తమ ప్రాంత మహిళల కు ఇంత చక్కని అవకాశం కల్పించిన వాసవ్య మహిళా మండలి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముసునూరి సూర్య శ్రీనివాస్ మాట్లాడుతూ ఉచితంగా శిక్షణను ఇవ్వడమే కాకుండా దానికి సంబంధించిన కిట్లను కూడా అందజేయడం చాలా గొప్ప విషయమని, ఈ ప్రాంత మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసవ్య మహిళా మండలి సమన్వయకర్తలు టి. సునీత, డి. వరలక్ష్మి, పార్వతి, ఉష తదితరులు పాల్గొన్నారు.

## దివీస్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

భీమునిపట్నం,ప్రజాస్వామ్యం చిప్పాడ దివీస్ చుట్టుపక్కల పంచాయితీలలో గల గ్రామాలలో మహిళలకు ఆదాయ మార్గాలు పెంపొందించాలనే సంకల్పంతో శిక్షణా కేంద్రం నెలకొల్పి సుమారు 700 మంది మహిళలకు కుట్టు పని , మగ్గం, సౌందర్య అలంకరణ, వంటకాలు జ్యూట్ బాగ్స్, కంప్యూటర్, మొదలైన శిక్షణలు నిర్వహిస్తుంది. విశాఖపట్నం నగర పోలీస్ కమీషనర్ సూచనలతో క్రీడా రంగంలో కూడా ఆడవారిని ప్రోత్సహించాలనే సూచనతో మునుపెన్నడూ లేని విధంగా ప్రప్రథమంగా ఆడవారికి "దివీస్ నారి ప్రో కబడ్డీ - 2026" పేరుతొ కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన భీమిలి ఆర్ డి ఓ సంగీత్ మాథుర్ క్రీడాకారులను మనస్ఫూర్తిగా ప్రోత్సహించటమే కాక ఈ మహిళా దినోత్సవాన్ని చుట్టుపక్కల గ్రామస్తులకు ఎప్పటికి గుర్తుండిపోయేలా ఇంతటి ఘనమైన



ఏర్పాట్లు చేసి ఇంతటి అద్భుతమైన పోటీలు నిర్వహించిన దివీస్ యాజమాన్యాయానికి ముఖ్యంగా దివీస్ అధినేత మురళి కృష్ణ ప్రసాద్ దివి కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## సాయి సంహిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం సాయి సంహిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.మున్సిపల్ ఉన్నత పాఠశాల, భీమునిపట్నం ప్రధానోపాధ్యాయురాలు ఈ.భవాని ను అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సాయి సంహిత ఫౌండేషన్ అధ్యక్షుడు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఘనంగా సత్కరించారు. విద్యార్థుల పట్ల, వృత్తిపట్ల అంకితభావంతో పనిచేస్తున్న భవాని టీచర్ ను మహిళా దినోత్సవ సందర్భంగా సత్కరించడం తమ సాయి సంహిత ఫౌండేషన్ అదృష్టంగా భావిస్తున్నామని అప్పలరాజు తెలియజేశారు. సాయి సంహిత ఫౌండేషన్ మహిళా అధ్యక్షురాలు ఎం. సంతోషి కుమారి పాఠశాల ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూకాలమ్మ ఉత్సవాలు కు మాజీ మంత్రి ని ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు

తగరపువలస ప్రజాస్వామ్యం

భీమిలి లో ప్రతీ ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించే నూకాలమ్మ ఉత్సవాలు కు హాజరు కావాలని నిత్య ఆధ్యాత్మిక దైవా ఆరాదికులు అయిన (మాజీ మంత్రి) ముత్తంశెట్టి శ్రీనివాసరావు కు సోమ వారం నూకాలమ్మ ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం పలకడం జరిగింది.ఈ కార్యక్రమంలో అక్కరమాని రామానాయుడు,శిల్లా కరుణాకర్ రెడ్డి,గంటా నూకరాజు,కరుభుక్త ప్రభాకర్ నాయుడు,భాగం స్వాతి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాస్వామ్యం
తెలుగు దినపత్రిక
మంగళవారం10 మార్చి 2026

# పిజిఆర్ఎస్ అర్జీలను గడువులోగా పరిష్కరించాలి



## జిల్లా కలెక్టర్ - ఎస్ . రామసుందర్ రెడ్డి

ప్రజాస్వామ్యం / విజయనగరం :

పి జి ఆర్ ఎస్ ( ప్రజా సమస్యల పరిష్కార వేదిక), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలలో ప్రజలు అందజేసిన అర్జీలను నిర్ణీత గడువులోపల పరిష్కరించాలని, అర్జీలు రీఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాశీసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పి జి ఆర్ ఎస్., రెవెన్యూ క్లినిక్, సానుకూల ప్రజా స్పందన తదితర అంశాలపై సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. పి జి ఆర్ ఎస్, రెవిన్యూ క్లినిక్ కార్యక్రమాలలో వచ్చిన అర్జీలపై సమీక్ష నిర్వహిస్తూ అర్జీలను నిర్ణీత గడువు లాగా పరిష్కరించాలని ఆదేశించారు. గడువు దాటిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. అర్జిదారులతో నేరుగా మాట్లాడాలని, సరియైన ఎండార్సుమెంట్ ఇవ్వాలని, ఎండార్సుమెంట్ కాపీని అర్జీదారులకు అందజేయాలన్నారు. అర్జీ దారులతో మాట్లాడి అర్జీ పరిష్కారం గురించి వివరించాలని, పరిష్కారం కాకపోతే అందుకు గల కారణాలను వివరించడం ద్వారా అర్జీ రీఓపెన్ కాకుండా నివారించవచ్చునని తెలిపారు. రెవెన్యూ క్లినిక్ అర్జీలు కూడా వెంటనే పరిష్కరించాలని, గడువు దాటిన అర్జీల పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తాసిల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాలను విధిగా సందర్శించాలని చేయాలని, వారు నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ ఆదేశించారు. ఏకీకృత కుటుంబ సర్వే, బంగారు కుటుంబ వెరిఫికేషన్ కార్యక్రమాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రజల సంతృప్తి స్థాయిలు నూరుశాతం సాధించే విధంగా శాఖలు పనిచేయాలన్నారు. ప్రతి అధికారి వారి శాఖకు సంబందించిన పనితీరును సమీక్ష చేసుకుని, ప్రజల నుండి సంతృప్త, సానుకూల స్పందన పొందాలని తెలిపారు14-15 సంవత్సరాల బాలికలకు అందిస్తున్న హెచ్ పి వి వాక్సిన్ (సర్వైకల్ కాన్సర్ వాక్సిన్) కార్యక్రమం ద్వారా అర్హులైన బాలికలందరికి వాక్సిన్ అందజేయాలని తెలిపారు.

3 నెలలు నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాలలు, వసతి గృహాలలో గల బాలికలతో పాటు, 15 సంవత్సరాలు పూర్తి కావస్తున్న బాలికలకు ప్రధాన్యతనిస్తూ తొలివిడత లోనే వాక్సిన్ అందజేయాలని తెలిపారుఈ సమీక్షా సమావేశం లో జిల్లా రెవెన్యూ అధికారి హెచ్. సత్తిబాబు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి

## పిజిఆర్ఎస్ కు 95 అర్జీలు



ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మార్చి 09: పిజిఆర్ఎస్ కు వచ్చిన అర్జీదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలతతో కలిసి కలెక్టర్ అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రతి ఫిర్యాదును వ్యక్తిగత బాధ్యతగా తీసుకుని తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమస్య అంటూ మన దగ్గరకు వచ్చిన వారికి సరైన పరిష్కారం చూపించడమే ప్రధాన ధ్యేయంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమయపాలన, ప్రజాస్పందన, పారదర్శకత మీదే పరిపాలన ఆధారపడి ఉంటుందన్నారు. ప్రతి అధికారి చిన్న చిన్న ఫిర్యాదులకు కూడా సత్వరం స్పందించి అర్జీదారులకు పరిష్కారం చూపించగలిగితే అర్జీదారుల్లో విశ్వాసం పెరుగుతుందన్నారు. ఈ వినతుల స్వీకరణ కార్యక్రమంలో జిల్లాలో అన్ని శాఖల అధికారులు ఉన్నారు.

# ప్రగతి పథంలో పార్వతీపురం మన్యం

## స్వర్ణాంధ్ర-2047 లక్ష్యం దిశగా సరికొత్త అధ్యాయం

ప్రజాస్వామ్యం/?పార్వతీపురం, మార్చి 09: పార్వతీపురం మన్యం జిల్లా చరిత్రలో ఒక అరుదైన గౌరవం దక్కింది. వెనుకబడిన ప్రాంతంగా ఒకప్పుడు గుర్తింపు పొందిన ఈ జిల్లా, నేడు అభివృద్ధి పథంలో దూసుకుపోతూ రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా 2027 నూతన సంవత్సర క్యాలెండర్‌లో మన జిల్లాకు సంబంధించిన అభివృద్ధి దృశ్యాలు చోటు చేసుకోవడం గర్వకారణంగా నిలుస్తోంది.రాష్ట్ర ప్రభుత్వ అధికారిక క్యాలెండర్‌లో భామిని ఏపీ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన 'మెగా పీటీఎమ్ 3.0' (పీవస్త్రుట్రావీ 3.0) ఆత్మీయ సమావేశ దృశ్యం ప్రచురితమవ్వడం విశేషం. విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులకు, ఉపాధ్యాయులు-తల్లిదండ్రుల మధ్య పెరుగుతున్న సమన్వయానికి ఈ చిత్రం ఒక నిదర్శనం. మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులకు అందుతున్న నాణ్యమైన విద్య, డిజిటల్ తరగతుల ఏర్పాటు వంటి అంశాలు జిల్లాను రాష్ట్రస్థాయిలో అగ్రభాగాన నిలబెడుతున్నాయి. "మనం ఈరోజు వేస్తున్న అడుగులే రేపటి స్వర్ణాంధ్రకు పునాదులు" అన్న లక్ష్యంతో జిల్లా యంత్రాంగం పనిచేస్తోంది. 2047 నాటికి అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్‌లో పార్వతీపురం మన్యం జిల్లా ఒక రోల్ మోడల్‌గా నిలవడమే ఈ ప్రయత్నాల వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. జిల్లా అభివృద్ధిని ప్రతిబింబించేలా క్యాలెండర్‌లో చోటు దక్కడం, రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలకు ఆరంభం మాత్రమేనని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారుకలెక్టర్ ఆలోచనల నుంచి పుట్టిన ముస్తాబు కార్యక్రమం ?పార్వతీపురం మన్యం జిల్లా ప్రగతి పథంలో అడుగులు వేస్తోంది అనడానికి ఇక్కడ అమలవుతున్న ముస్తాబు కార్యక్రమం ఒక సజీవ నిదర్శనం. జిల్లా కలెక్టర్ గారు తన సొంత ఆలోచనలతో వినూత్నంగా ప్రవేశపెట్టిన ఈ ముస్తాబు కార్యక్రమం



నేడు కేవలం జిల్లాకే పరిమితం కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అమలు కావడం మన జిల్లాకు దక్కిన గొప్ప గుర్తింపు. పాఠశాలల రూపురేఖలను మార్చడమే కాకుండా, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అందించాలనే లక్ష్యంతో రూపొందిన ఈ మన్యం జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న ఇటువంటి సాహసోపేతమైన, నిర్మాణాత్మకమైన నిర్ణయాలు జిల్లాను అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలబెడుతున్నాయి అనడంలో సందేహం అక్కర్లేదు!

## అన్ని శాఖలు సమన్వయంతో నూకాలమ్మ ఉత్సవాలు విజయవంతం చేయాలి

### సమీక్షలో గంటా సూచన



భీమునిపట్నం,ప్రజాస్వామ్యం భీమిలి శ్రీ నూకాలమ్మ ఉత్సవాలను విజయవంతం చేయడానికి అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సూచించారు. ఉత్సవ ఏర్పాట్లపై భీమిలి క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీగా భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా క్యూ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. విరాళాలిచ్చే దాతలకు దర్శనాల్లో ఇచ్చే వెసులుబాటు సామాన్య భక్తులకు ఇబ్బంది కాకుండా చూసుకోవాలని చెప్పారు. పార్కింగ్.. ట్రాఫిక్ తదితర అంశాల్లో పోలీసులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మంచినీరు, మొబైల్ టాయ్ లెట్లు, పారిశుద్ధ్య పరంగా తీసుకుంటున్న చర్యలను జోనల్ కమిషనర్ ఎం. విజయ్ కుమార్ వివరించారు. భక్తులకిచ్చే పులిహోర, లడ్డు ప్రసాదాలను గత ఏడాది కంటే అధికంగా పంపిణీ చేస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు. ఉత్సవ వినోద కార్యక్రమాలు ప్రదర్శించే సమయాన్ని రాత్రి 1 వరకూ పెంచాలన్నారు. ఉత్సవ ఆదాయంలో కొంత భాగాన్ని నిర్వహణ కోసం దేవాదాయ శాఖ కమిటీకి అందించాలని కోరారు. సంప్రదాయ వ్యవహారాలను కమిటీ చూసుకుంటే.. ఏర్పాట్ల విషయాలను అధికార యంత్రాంగం పర్యవేక్షిస్తుందని గంటా పేర్కొన్నారు. వేటపాలెం దుర్ఘటనను దృష్టిలో ఉంచుకుని బాణాసంచా కాల్చడంలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో ఆర్డీఓ సంగీత్ మాధుర్, ఏసీపీ అప్పలరాజు, ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సింహాచలం నాయుడు, కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, నాయకులు చిక్కాల విజయ్ బాబు, గంటా నూకరాజు, షణ్ముఖరావు, కరుణాకర్ రెడ్డి, తమ్మిన సూరిబాబు, గాడు యశ్వంత్, గొలగాని నరేంద్ర, కింగ్, పాసి నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏ.జి.పి.బక్క గణేష్‌కు నాగ వంశం సభ్యులు సత్కారం



భీమునిపట్నం,ప్రజాస్వామ్యం స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మరియు ఒకటవ, రెండవ అదనపు కోర్టులకు నాగవంశం సంక్షేమ సంఘం గౌరవ సలహాదారు సభ్యులు, సీనియర్ న్యాయవాది బక్క గణేశ్వరరావు (గణేష్) అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు (ఏ.జి. పి) గా నియమితులైన శుభ సందర్భంగా భీమిలి నాగవంశ సంక్షేమ సంఘం కాళ్ళవీధి కుటుంబం వాస్తవ్యులు న్యాయవాది గణేశ్వరావు కు ఘణంగా సత్కరించారు. ఈ సందర్భంగా భీమిలి నాగవంశం సంక్షేమ సంఘం అధ్యక్షులు కంటుభుక్త ముత్యాలరావు తదితరులు గణేష్ మంచితనాన్ని, ఆధ్యాత్మిక చింతన ను కొనియాడారు. ఈ కార్యక్రమం లో కాళ్ళవీధి కుటుంబం సభ్యులు చిలకా రమణ మాష్టారు, గాడు పైడిరాజు మాష్టర్, కాళ్ళ శ్రీనివాసరావు మాష్టారు, సంకురుభుక్త జోగారావు, మొకర పైడి సూర్యనారాయణ, ఎర్నింటి కిరణ్, ముకుంద సంతోష్, సంకురుభుక్త రమేష్, సంకురుభుక్త రవి, తాలాడ నవీన్, తాలాడ రాంబాబు, పోలుబోతు సాయి, నల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏ.జి.పి.బక్క గణేష్ కు నాగ వంశం సభ్యులు సత్కారం



భీమునిపట్నం,ప్రజాస్వామ్యం స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మరియు ఒకటవ, రెండవ అదనపు కోర్టులకు నాగవంశం సంక్షేమ సంఘం గౌరవ సలహాదారు సభ్యులు, సీనియర్ న్యాయవాది బక్క గణేశ్వరరావు (గణేష్) అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు (ఏ.జి. పి) గా నియమితులైన శుభ సందర్భంగా భీమిలి నాగవంశ సంక్షేమ సంఘం కాళ్ళవీధి కుటుంబం వాస్తవ్యులు న్యాయవాది గణేశ్వరావు కు ఘణంగా సత్కరించారు. ఈ సందర్భంగా భీమిలి నాగవంశం సంక్షేమ సంఘం అధ్యక్షులు కంటుభుక్త ముత్యాలరావు తదితరులు గణేష్ మంచితనాన్ని, ఆధ్యాత్మిక చింతన ను కొనియాడారు. ఈ కార్యక్రమం లో కాళ్ళవీధి కుటుంబం సభ్యులు చిలకా రమణ మాష్టారు, గాడు పైడిరాజు మాష్టర్, కాళ్ళ శ్రీనివాసరావు మాష్టారు, సంకురుభుక్త జోగారావు, మొకర పైడి సూర్యనారాయణ, ఎర్నింటి కిరణ్, ముకుంద సంతోష్, సంకురుభుక్త రమేష్, సంకురుభుక్త రవి, తాలాడ నవీన్, తాలాడ రాంబాబు, పోలుబోతు సాయి, నల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మసీ విద్యతో అపారమైన ఉపాధి అవకాశములు

## అవంతి విద్యాసంస్థల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు



తగరపువలస, ప్రజాస్వామ్యం అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో అపోతేకే 2కె26 - బ్రిడ్జింగ్ ద గ్యాప్ - ఫ్రమ్ ట్రెడిషనల్ ప్రాక్టీస్ టు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఇంటిగ్రేటెడ్ ఫార్మసీ పేరుతో జాతీయ స్థాయిలో శాస్త్రీయ సమావేశమును అవంతి విద్యాసంస్థల చైర్మెన్, ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతీ ప్రతీ విద్యార్థి పాఠ్య పుస్తకాల్లోని మూల సిద్ధాంతాలు వాటి ప్రయోగాత్మక నైపుణ్యంపై అవగాహన ఏర్పరచుకోవాలన్నారు. ప్రస్తుతం మారుతున్న పరిస్థితులు బట్టి ఫార్మసీరంగంలో చాలా మార్పులు వస్తున్నాయి. మీ ఆలోచనలు సృజనాత్మకముగా, విభిన్నంగా, శక్తి వంతముగా ఉండాలని హితవు పలికారు. ఉద్యోగి గా కాకుండా వ్యాపార వేత్తగా ఎదగాలని చెప్పారు. ముఖ్య అతిధి డా. టి.వి. నారాయణ, డైరెక్టర్ ఎస్.సి ఏ.ఆర్ ఫార్మా ఫోరమ్, ప్రెసిడెంట్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము ఫార్మసీ క్విజ్, స్కాలర్ షిప్స్ కార్యక్రమాలను ఇండియన్ ఫార్మసీ అసోసియేషన్ ద్వారా నిర్వహించి అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందిస్తున్నదని ఫార్మా విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ప్రస్తుత ప్రపంచము మొత్తం ఆర్టిఫిషయల్ ఇంటలిజెన్స్ వైపు పయనిస్తుంది. మీరు శాస్త్ర సాంకేతికతను ఉపయోగంచి సమాజములో అత్యున్నత పరికరాలు ద్వారా సమస్యలు పరిష్కరించాలని చెప్పారు. డా. ఎస్ ప్రతిమాదేవి, అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ అనిల్ నీరుకొండ హాస్పిటల్, విశాఖపట్నం మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా ప్రస్తుత ఫార్మసీ రంగంలో వినూత్న మార్పులు జరుగుతున్నాయని, సమాజంలో వున్న వనరులు ఉపయోగించుకొని, ప్రతి ఒక్కరు మారుతున్న పరిస్థితులను బట్టి నూతన సాంకేతిక నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని చెప్పారు. విశిష్ట అతిధులుగా డా. బిజయ కుమార్ సాహూ, సీనియర్ రీజినల్ మేనేజర్ హెడ్ ఎన్.ఆర్.డి.సి, మినిస్టర్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఫార్మసీ విద్యార్థులకు మెడెటెక్ జోన్ ద్వారా చాలా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందగలరని అలాగే భారత ప్రభుత్వము చేపట్టిన స్వావలంబన, స్వచ్ఛభారత్, వికసిత్ భారత్ వంటి వివిధ కార్యక్రమాలతో దేశ భవిష్యత్తు మారబోతుందని చెప్పారు. ఈ కార్యక్రమం లో గౌరవ అతిధులుగా లీలారాణి ఆళ్ల, డైరెక్టర్ లీలా ఫార్మా లిమిటెడ్ హైదరాబాద్, డా. గిరిజ శాస్త్రి, ప్రొఫెసర్ ఆంధ్రా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్, సిస్టర్ తనూజ, బ్రహ్మకుమారిస్ విశాఖపట్నం విద్యార్థుల అవగాహన కలిగించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ డా. బి. పూర్ణ నాగశ్రీ , డైరెక్టర్స్ డా. ఏ. చంద్రశేఖర్, ఎస్. విశ్వ ప్రసాద్, డా. ఉమా శంకర్, వివిధ విభాగాధిపతులు, సుమారు 16 కళాశాలలు నుండి 820 మంది విద్యార్థులు హాజరైనారు.

# కలెక్టర్ ఆదేశాల మేరకు విలేజ్ రెవెన్యూ క్లినిక్‌లో వచ్చే సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత

## జిల్లా జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి

ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మార్చి 9 : జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో నిర్వహిస్తున్న విలేజ్ రెవెన్యూ క్లినిక్ లో వచ్చే సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి రెవిన్యూ అధికారులకు స్పష్టం చేశారు. సోమ వారం తన ఛాంబర్‌లో జిల్లాలోని తహాశీల్దార్లతో కీలక సమావేశాన్ని జేసీ నిర్వహించారు. జిల్లాలో జరుగుతున్న వివిధ రెవెన్యూ పనుల పురోగతిపై ఆయన సమగ్రంగా సమీక్షించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి గ్రామ రెవెన్యూ క్లినిక్‌లను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని, కావున ఆయన ఆదేశాల మేరకు విలేజ్ రెవిన్యూ క్లినిక్ ద్వారా ప్రజల నుండి వచ్చే వినతులను పరిష్కరించడానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ ఫైళ్లను సకాలంలో పూర్తి చేయాలని, ముఖ్యంగా భూమి మ్యుటేషన్లు, సర్వే సంబంధిత పనుల్లో జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి తహాశీల్దార్ తమ పరిధిలోని రెవెన్యూ పనులపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని, విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ






లక్ష్యం ప్రజలకు సత్వర సేవలు అందించడం. విలేజ్ రెవెన్యూ క్లినిక్‌లను బలోపేతం చేయడం ద్వారా పారదర్శకమైన పాలనను అందించడమే ధ్యేయమని, అందుకు తగిన విధంగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక ఉప కలెక్టర్ ఎస్. దిలీప్ చక్రవర్తి, జిల్లాలోని వివిధ మండలాల తహాశీల్దార్లు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నూకాలమ్మ ఉత్సవాలు కు మాజీ మంత్రి ని ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు



తగరపువలస ప్రజాస్వామ్యం భీమిలి లో ప్రతీ ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించే నూకాలమ్మ ఉత్సవాలు కు హాజరు కావాలని నిత్య ఆధ్యాత్మిక దైవా ఆరాదికులు అయిన (మాజీ మంత్రి) ముత్తంశెట్టి శ్రీనివాసరావు కు సోమ వారం నూకాలమ్మ ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో అక్కరమాని రామానాయుడు,శిల్లా కరుణాకర్ రెడ్డి,గంటా నూకరాజు,కరుభుక్త ప్రభాకర్ నాయుడు,భాగం స్వాతి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

EDITED PRINTED, PUBLISHED AND OWNED BY M. SIVAKUMAR, PRAJA SWAMYAM TELUGU DAILY, PLOT NO 138 PAVANI NAGAR, CANTONMENT, VIZIANAGARAM-535003. (AP) PRINTED AT JAYAM GRAPHICS, OFF-SETPRINTERS, PLOT NO. 138, PAVANI NAGAR, CANTONMENT. VIZIANAGARAM 535003, (AP)
Cell 97032 07611, E-mail pldnewsvzm@gmail.com. RNI No. APTEL/2008/24928 Poster Regd. No. VZM/22/2020-2022